TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 37 | గురువారం, 19 సెప్టెంబర్, 2024 | పేజీలు 05 | వేల రూ: 04/-



## టీపీసీసీ చీఫ్ సరికొత్త నిర్ణయం

### ఇకపై వారానికి రెండు సార్లు

హైదరాబాద్, (సెప్టెంబర్ 18) : రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో

మిగతా 2లో...

కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ (MSME) పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది.

## పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలు

### రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తగ్గం

**- సీఎం రేవంత్**



హైదరాబాద్ (సెప్టెంబర్ 18) : కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు MSME లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే MSME పాలసీ-2024 ను ఆవిష్కరించాం. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు

మిగతా 2 లో

### మంత్రి లోకేష్‌ను కలిసి పలువురు

## విరాళాలు అందజేత



అమరావతి, (ఉండవల్లి) (సెప్టెంబర్ 18) : ఏపీలో వరద బాధితులకు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. వరదలతో నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు మేము సైతం అంటూ ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు విరాళాలు అందజేశారు. గుంటూరుకు చెందిన దామచర్ల శ్రీనివాస రావు ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.6,01,116, అమలాపురానికి చెందిన బోనం వెంకట చలమయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బోనం కనకయ్య

మిగతా 2లో...



### లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు

## ఇకపై ఒకేసారి

### కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ (సెప్టెంబర్ 18) : కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది.

8 మంది సభ్యులతో కమిటీ..

కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది.

### రాహుల్‌కు బేషరతుగా

## క్షమాపణ చెప్పాల్సిందే

### ▸▸ షర్మిల డిమాండ్



విజయవాడ, (సెప్టెంబర్ 18) : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్ద టెర్రరిస్టు అంటూ బీజేపీ, శివసేన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం నాడు వన్‌టౌన్‌లో

2 లో

## బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

### పార్టీ ఆఫీస్ కూల్చివేతకు ఆదేశాలు..

భారత రాష్ట్ర సమితి పార్టీకి హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. బీఆర్ఎస్ భవనాన్ని కాపాడాలని వేసిన పిటిషన్‌ను కొట్టేసింది. అంతే కాదు.. అక్రమంగా కట్టిన నల్లగొండ జిల్లాలోని ఆపార్టీ కార్యాలయాన్ని కూల్చివేయాలని ఆదేశించింది. ఇందుకోసం 15 రోజులు గడువు విధించింది. ఇంతకీ ఏం జరిగింది? హైకోర్టు ఎందుకు అలాంటి ఆదేశాలిచ్చింది? కీలక వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.. నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని అక్రమంగా నిర్మించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గత కొంత కాలంగా ఆరోపిస్తూ వస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూమిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని నిర్మించారని, దాన్ని కూల్చివేయాలంటూ మున్సిపల్ శాఖ అధికారులను సైతం ఆదేశించారు.

మిగతా 2లో...




## అధికారిక బంగ్లా మారవద్దంటూ సూచన

### తిరస్కరించిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ, (సెప్టెంబర్ 18) : ఢిల్లీ సీఎం పదవికి అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అధికారిక బంగ్లాను మరో వారం రోజుల్లో ఆయన ఖాళీ చేయనున్నారు. న్యూఢిల్లీలోని సివిల్ లైన్స్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాలో ప్రస్తుతం ఆయన నివాసం ఉంటున్నారు. ఈ బంగ్లాను ఇప్పుడు ఆయన ఖాళీ చేయనున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. భద్రతా కారణాల దృష్ట్యా.. ఆ నివాసాన్ని ఖాళీ చేయవద్దని అరవింద్ కేజ్రీవాల్‌కు పార్టీలోని పలువురు అగ్రనేతలు సూచించారని సమాచారం. ఈ సూచనను ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సున్నితంగా తిరస్కరించారట. అయితే, ఢిల్లీ సీఎం అరవింద్

2 లో

### ఆయన స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం

## హైడ్రా డ్రామాలు



హైదరాబాద్, (సెప్టెంబర్ 18) : తెలంగాణలో దరిద్రపు పాలన నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు చర్చకు రావొద్దనే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. సునీల్ కనుగోలు స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం... హైడ్రా డ్రామాలు అంటూ విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి కుటుంబ పాలన, దందాలు నడుస్తున్నాయన్నారు. పార్టీ ఫిరాయింపులపై రాహుల్

మిగతా 2లో...

### వరద బాధితుల కోసం కుమారీ ఆంటీ

## భారీ విరాళం




హైదరాబాద్ (సెప్టెంబర్ 18) : కుమారీ ఆంటీ.. ఈపేరు పరిచయమక్కర్లేదు. హైదరాబాద్‌లో రోడ్ సైడ్ ఫుడ్ స్టాల్ పెట్టుకుని బిజినెస్ చేసుకుంటూ సోషల్ మీడియా పుణ్యమా అని ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు. అయితే వరద బాధితుల కోసం తన వంతు

మిగతా 2లో...

## 41 ఏళ్ల క్రితమే ప్రతిపాదన




ఢిల్లీ (సెప్టెంబర్ 18) : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం మనది. ఇక్కడ ఎన్నికల నిర్వహణ కూడా ఎప్పుడూ ప్రత్యేకమే. సాధారణంగా భారత్‌లో కేంద్రానికి, రాష్ట్ర అసెంబ్లీలకు విడివిడిగా ఎన్నికలు జరుగుతుంటాయి.

▸▸ |మిగతా 2వ పేజీలో..

# సంపాదకీయం

## సీతారాం ఏచూరి లేని భారత రాజకీయం

దాదాపు 15 సంవత్సరాల క్రితం 2009 ఆగస్టు 30న హైదరాబాద్‌లో జరిగిన నా ఇండియా గేట్ పుస్తకావిష్కరణ సభలో నాటి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నేత ముప్పవరపు వెంకయ్యానాయుడు, సీపీఐ (ఎం) పోలిట్ బ్యూరో సభ్యుడు సీతారాం ఏచూరి పాల్గొన్నారు. రాధాకృష్ణ తొలి ప్రతి అందుకున్న ఈ సమావేశంలో ఒకే వేదికపై మూడు విభిన్నమైన భావజాలాలు గల ముగ్గురు ప్రముఖ నేతలు హాజరు కావడం అపూర్వమని ఒక జాతీయ పత్రిక అభివర్ణించింది. జైపాల్, వెంకయ్య, సీతారాం ఏచూరి మంచి స్నేహితులు. పార్లమెంట్‌లోనూ, బయటా ముగ్గురూ ఘర్షించుకున్నా, తటస్థ పడినప్పుడు స్నేహపూర్వకంగా పలకరించుకునేవారు. 15 సంవత్సరాల క్రితం జరిగిన ఇలాంటి పరిణామాన్ని ఇప్పుడు దేశంలో ఎక్కడైనా ఊహించుకోగలమా? దేశంలో మూడు సైద్ధాంతిక భావజాలాల మధ్య సంఘర్షణే జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తాయని సీతారాం ఏచూరి ఆనాడు పుస్తకావిష్కరణ సభలో అన్నారు. ఇవాళ సీతారాం ఏచూరి మన మధ్య లేరు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మూడవ భావజాలం కూడా తీవ్ర సంక్షోభంలో ఉంది. సిద్ధాంతాలకు అతీతంగా ఆయన రాజకీయ నేతల మధ్య నెలకొల్పిన స్నేహపూరిత వైఖరి కూడా ఇవాళ పూర్తిగా మృగ్యమైంది. వర్తమాన సామాజిక చరిత్రలో భాగంగా గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఘటనలు దేశ రాజకీయాల పరిణామాల్ని నిర్దేశించే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా సీతారాం ఏచూరి మరణాన్ని కేవలం ఒక వ్యక్తి మరణంగా కొట్టిపారేయ లేము. వామపక్ష పార్టీలు మనుగడకోసం తీవ్ర యత్నాలు చేస్తున్నప్పటికీ సీతారాం ఏచూరి దేశ వ్యాప్తంగా ఒక ప్రత్యామ్నాయ భావజాలం వ్యాపించేందుకు, దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక కీలక అంశాలపై చర్చ జరిగేందుకు దోహదం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ప్రతిపక్షాలను పూర్తిగా తుడిచిపెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ప్రతిఘటించి బీజేపీయేతర పక్షాలను సంఘటితం చేసేందుకు శక్తి యుక్తులొడ్డారు. 'కాంగ్రెస్ వామపక్షాల ప్రభావంతో పనిచేస్తోంది' అని మోదీ విమర్శించేంతగా ఆయన కాంగ్రెస్‌కు దిశానిర్దేశం చేశారు. సీతారాం ఏచూరితో తాను ఎన్నో సుదీర్ఘ సంభాషణలు చేసేవాడినని రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. పదేళ్ల తర్వాత మోదీ హయాంలోని బీజేపీ సంఖ్యాబలం తగ్గి, ఇండియా కూటమి బలోపేతం కావడంలో సీతారాం ఏచూరి పాత్రను ఎవరూ విస్మరించలేరు. ఒక వ్యక్తిగా కాకుండా ఒక వ్యవస్థగా సీతారాం ఏచూరి పనిచేసిన ఆయన కార్యాచరణ గురించి ఆయనను దగ్గరినుంచి గమనించిన వారికి అర్థమవుతుంది. ఇప్పుడే కాదు. యునైటెడ్ ఫ్రంట్ హయాంలో కూడా ఆయన కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించి ప్రభుత్వం అందుకు అనుగుణంగా నడుచుకునేలా చేశారు. నాడు పెట్రోలు ఒక్క రూపాయి పెంచాలన్నా మొత్తం యునైటెడ్ ఫ్రంట్‌లో భాగస్వామ్య పార్టీల నేతలు చర్చించుకునేవారంటే ఏచూరి తదితరులు అనుసరించిన ప్రజాస్వామిక, సమాఖ్య స్ఫూర్తే కారణం. ఏచూరి ఆలోచనా విధానానికి ఆయన పార్టీ పూర్తిగా సహకరించిందా లేదా అన్నది చర్చనీయాంశం. 2008లో అణు ఒప్పందానికి వ్యతిరేకంగా మద్దతు ఉపసంహరించుకునేందుకు తొందరపడవద్దని అప్పుడు అమెరికాలో ఉన్న సీతారాం ఏచూరి చెప్పినా పార్టీ అంగీకరించలేదు. కనీసం తాను అమెరికా నుంచి తిరిగి వచ్చేంతవరకైనా వేచి చూడమని సీతారాం ఏచూరి చేసిన అభ్యర్థనను పార్టీ తిరస్కరించి యూపీఏ సర్కార్‌కు మద్దతు ఉపసంహరించుకోవడమే కాక ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని నిర్ణయించుకుంది. కాని ములాయంసింగ్ యాదవ్ వంటి నేతలు సహకరించకపోవడంతో సీపీఐ(ఎం) ప్రయత్నాలు ఫలించలేదు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో వామపక్షాలు తీవ్రంగా నష్టపోయాయి. తమ నిర్ణయం సరైనదేనని, తాము వామపక్షాల మధ్య ఐక్యత సాధించి, కాంగ్రెసేతర, బీజేపీయేతర ఫ్రంట్‌ను బలోపేతం చేస్తామని నాటి ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ ప్రకటించారు. అయితే తాము అణు ఒప్పందాన్ని వ్యతిరేకించడం సరైనదేకాని, మద్దతు ఉప సంహరించుకోవడం తప్పేనని సీతారాం ఏచూరి 2015లో తాను ప్రధాన కార్యదర్శి అయిన తర్వాత అంగీకరించారు. యునైటెడ్ ఫ్రంట్ హయాంలో 1996లో అప్పటి ముఖ్యమంత్రి జ్యోతి బసును ప్రధానమంత్రి కాకుండా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ అడ్డుపడింది. ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాల్సిందిగా నాడు కర్ణాటక భవన్‌లో సమావేశమైన చంద్రబాబు, దేవెగౌడ, ములాయంసింగ్ యాదవ్, లాలూ తదితరులు పార్టీని కోరినా అందుకు అంగీకరించలేదు. ఇది ఒక చారిత్రక తప్పిదమని, తాను ప్రధానమంత్రి అయితే అనేక ప్రజానుకూల చర్యలు తీసుకునేవాడినని జ్యోతి బసు స్వయంగా ఆ తర్వాత ప్రకటించారు. బహుశా దేవెగౌడ బదులు జ్యోతిబసు ప్రధాని అయితే కాంగ్రెస్ యునైటెడ్ ఫ్రంట్ సర్కార్‌ను పడగొట్టేందుకు తొందరపడేది కాదేమో.. అన్న చర్చ కూడా తర్వాతి కాలంలో జరిగింది. అదే విధంగా యూపీఏ ప్రభుత్వానికి 2008లో సీపీఐ (ఎం) మద్దతు ఉపసంహరించుకోకుండా ఉంటే, 2009–14 మధ్య యూపీఏ సర్కార్ హయాంలో కుంభకోణాలు, అవినీతి కార్యకలాపాలు జరగకుండా సీపీఐ (ఎం) దిశానిర్దేశం చేసేదేమో అన్న చర్చ కూడా జరిగింది.

## పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలు.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తగ్గం

రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నాం. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు" అని సీఎం పేర్కొన్నారు.

అగ్రికల్చర్ అనేది మన కల్చర్..

రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. "రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. MSMEలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి సంపూర్ణంగా సహకరిస్తాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.

## రాహుల్‌కు బేషరుతుగా క్షమాపణ చెప్పాల్సిందే

కాంగ్రెస్ ధర్నాకు దిగింది. ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, మస్తాన్ వలీ, జేడీ శీలం, నరహరశెట్టి నరసింహారావు, కొలనుకొండ శివాజి ధర్నాలో పాల్గొన్నారు. మోడీ కేడీ, కిలాడి అంటూ నినాదాలు చేశారు. నోరు పారేసుకున్న నేతలపై అనర్హత వేటు వేయాలని ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాహుల్ వాస్తవాలు మాట్లాడితే తీవ్రవాదం అంటారా అని మండిపడ్డారు. ఆయన అడిగిన అంశాలపై సమాధానాలు చెప్పే ధైర్యం ఉందా అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. అదే తీవ్రవాదులకు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ బలయ్యారన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని.. మంటలు రేపి అందులో చలి కాచుకుంటారని దుయ్యబట్టారు. ముస్లింలు, దళితులకు అన్యాయం చేసిన పార్టీ బీజేపీ అని వ్యాఖ్యలు చేశారు. అగ్రవర్ణాలకే అన్ని కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆరోపించారు. అట్టడుగు వర్గాలవారి కోసం బీజేపీ ఎప్పుడైనా పనిచేసిందా అని ప్రశ్నించారు. ప్రధాన పోస్టుల్లో ఎంతమంది ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పాలనలో దళితులపై 35శాతం దాడులు జరిగాయన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారన్నారు. బీజేపీ దారుణాలను ఎత్తిచూపి ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. నేడు రాహుల్ గాంధీకే బీజేపీ నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్‌పై నోరుపారేసుకున్న నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## అధికారిక బంగ్లా మారవద్దంటూ సూచన... తిరస్కరించిన కేజ్రీవాల్

కేజ్రీవాల్‌పై వివిధ సందర్భాల్లో దాడులు జరిగాయి. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ భద్రతపై ఆప్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేజ్రీవాల్‌ను ఆ దేవుడే కాపాడతారని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి 21న మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఇటీవల ఈ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు కేజ్రీవాల్ ప్రకటించారు. తాజాగా జరిగిన పార్టీ శాసనసభ పక్ష సమావేశంలో కొత్త ముఖ్యమంత్రిగా అతిషిని ఎంపిక చేశారు. మంగళవారం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనాను కలిసి కేజ్రీవాల్ తన రాజీనామా లేఖ అందజేశారు. అలాగే అతిషిని ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన ఆమోద పత్రాన్ని కూడా అందజేశారు. ఈ నేపథ్యంలో అతిషి.. మరికొద్ది రోజుల్లో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టనున్నారు. మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు పట్టం కడితేనే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతానంటూ కేజ్రీవాల్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## టీపీసీసీ చీఫ్ సరికొత్త నిర్ణయం.. ఇకపై వారానికి రెండు సార్లు

రెండుసార్లు గాంధీ భవన్ రావాలని ఆయన సూచించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు మంత్రుల రాక ప్రారంభంకానున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ ముందు పెద్ద సవాలే ఉంది. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజా పాలనను అందిస్తున్నామని.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా చెప్పుకోవచ్చు. సీనియర్ నేత మహేష్ కుమార్‌కు టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. మహేష్‌కు నాలుగు దశాబ్దాలుగా పైగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తి ఆయన. అందరినీ కలుపుకుంటూ పోతూ అధిష్టానం తనకు అప్పగించిన పనులను చేసుకుంటూ వెళ్తుంటారు. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉండటం.. ఈ మధ్య కాలంలో బీసీ నినాదం ఎక్కువ వినిపిస్తుండటంతో.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పదవి దక్కింది.

## వరద బాధితుల కోసం కుమారీ ఆంటీ భారీ విరాళం

సాయం అందించేందుకు ముందుకు వచ్చారు కుమారీ ఆంటి. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం, వరంగల్ సహా చాలా జిల్లాలు చిగురుటాకులా వణికిన విషయం తెలిసిందే. దీంతో భారీగా నష్టం వాటిల్లింది. వందల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. వారిని ఆదుకునేందుకు ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చారు. అదే సమయంలో కుమారీ ఆంటీ కూడా తన వంతు సాయం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన నివాసంలో ఆమె బుధవారం కలిశారు. ఆ సమయంలో ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు. అనంతరం వరద బాధితుల సహాయార్థం సీఎంఆర్ఎఫ్‌కు రూ.50 వేలను విరాళంగా అందించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమెను అభినందించారు. కుమారీ ఆంటీ సాయంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఆయన స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం... హైడ్రా డ్రామాలు..

గాంధీది ఒక విధానం... రేవంత్ రెడ్డికి ఇంకో విధానమా అని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో భయపెట్టి వసూళ్ల దందా చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్‌కు బ్రాండ్ అంబాసిడర్ అంటూ దుయ్యబట్టారు. తమ్మిడి కుంట ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టిన సిపాయి హిమాయత్ సాగర్‌లో ఉన్న ఆనంద కన్వెన్షన్ ఎందుకు కూల్చలేదని నిలదీశారు. నాగార్జునను రూ.400 కోట్లు డిమాండ్ చేశారని... ఇవ్వనందుకే కూల్చారని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయన్నారు. ఫ్యూచర్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన నడుస్తలేదని... ప్రతిపక్ష ఎమ్మెల్యేల మీద కేసులు పెడుతున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్‌తో పాటు తమ నాయకుల వ్యక్తిత్వాల మీద సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌లు పెడుతున్నారన్నారు. రేవంత్ టీమ్లో ఉండి ఫేక్ న్యూస్‌లు పెడుతున్న వారిని కేసీఆర్, కేటీఆర్ వదిలిపెట్టినా తాను వదిలి పెట్టనని బాల్కసుమన్ హెచ్చరించారు.

## 41 ఏళ్ల క్రితమే ప్రతిపాదన

పార్లమెంట్‌కు, రాష్ట్రాల అసెంబ్లీలకూ ప్రతి ఐదేళ్లకు ఓ సారి ఎలక్షన్లు జరుగుతాయి. అయితే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో జరగవు. శాసనసభ గడువు ముగిసే ఏడాది మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. దీంతో ఏటా ఏదో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే ఉం టాయి. ఈ కారణంతో అభివృద్ధి పనులకు విఘాతం కలుగుతోందని, ప్రభుత్వ ఖర్చు పెరిగిపోతోందని కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా జమిలీ ఎన్నికలపై ఆలోచిస్తోంది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయిం చింది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన ఓ కమిటీని ఏర్పా టు చేసింది. సుదీర్ఘ కాలంపాటు విచారించి14 మార్చి, 2024న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కమిటీ నివేదిక అందించింది. 18 వేల పేజీలకు పైగా ఉన్న ఈ నివేదికలో లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్లకు ఒకే ఓటరు జాబితా సిద్ధం చేయాలని నివేదికలో సూచిం చారు. 2023, సెప్టెంబర్ 2 న ఏర్పాటైన ఈ కమిటీ నివేదికను రూపొందిం చడానికి 191 రోజులు పట్టింది. సెప్టెంబర్ 18, 2024న కేంద్ర కేబినెట్ జమిలీ ఎన్నికలు జరపడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మీకు తెలుసా.. జమిలీ ఎన్నికల ఆలోచన ఇప్పటిది కాదు. సుమారు 41 ఏళ్ల క్రితమే 1983లో జమిలి ఎన్నికలు జరపాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.

## మంత్రి లోకేష్‌ను కలిసి పలువురు విరాళాలు అందజేత

రూ.5 లక్షలు, నంద్యాలకు చెందిన ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఎండీ ఎస్.దినేష్ రెడ్డి, కాలేజీ డీన్ బి.సూర్యప్రకాశ్ రెడ్డి రూ.4 లక్షలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నేతృత్వంలో ప్రజలు, వివిధ సంస్థల నుంచి సేకరించిన విరాళం రూ.2,95,000, నవ్యాంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ మానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధి జయకుమార్ రూ.2,50,000, మదనపల్లెకు చెందిన గోల్డెన్ వాలీ ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ ఎన్.వి రమణారెడ్డి, కట్టా దొరస్వామి నాయుడు రూ.2 లక్షలు, అనంతపురానికి చెందిన వి.సురేష్ నాయుడు లక్ష రూపాయలు, బీజేపీ మజ్దూర్ విభాగం నాయకుడు నాగేశ్వరరావు రూ.10వేలు అందజేశారు. కాగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన వారికి మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

కూల్చివేతకు అధికారులు రంగంలోకి దిగారు.

హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్..

పార్టీ భవనం నేలమట్టం కాబోతోందని తెలుసుకున్న బీఆర్ఎస్.. ఎలాగైనా ఆపాలని హైకోర్టును ఆశ్రయించింది. ఆఫీసును క్రమబద్ధీకరించే విధంగా పురపాలక శాఖ అధికారులకు ఆదేశాలివ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. పార్టీ కార్యాలయం కట్టిన తరువాత ఏ రకంగా అనుమతిస్తారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులను ప్రశ్నించింది. కట్టక ముందు అనుమతి తీసుకోవాలి గానీ.. కట్టిన తరువాత ఎలా అనుమతి తీసుకుంటారని న్యాయస్థానం ప్రశ్నించింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలంటూ అధికారులకు సూచించింది. దీనికితోడు రూ. 1 లక్ష పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్‌ను ఆదేశించింది.

## దేవుడు కరుణించినా పూజారి అనుమతించని చందంగా మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో దశాబ్దాల కాలంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలోని అన్ని విభాగాల్లో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఉన్నప్పుడు టిఆర్ఎస్ పార్టీ అనుచర గణం బంధుమిత్రులను పలువురు కో ఆప్షన్ సభ్యుల వార్డ్ మెంబర్ ల కుమారులను ఔట్సోర్సిం గ్ విభాగంలో నియమించారు అయితే ఔట్సోర్సింగ్ ఉద్యోగు లకు బదిలీలు లేక ఇక్కడే తిష్ట వేయడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎలాంటి అభివృద్ధి లేకుండా మూలన పడ్డ మున్సిపల్ వ్యవస్థ మున్సి పల్ లో రాజకీయరంగులో తండ్రులు వార్డు లలో రాజకీయం చేస్తే కొడుకులు మున్సిపల్ కార్యాలయంలో రాజకీయం చేస్తున్నారు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కమిష నర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలంటే జక్కుతున్నట్లు విశ్వసనీయత సమాచారం. రెగ్యులర్ ఉద్యోగులకు.. రాజకీయ నాయకుల నుండి బెదిరింపులు వస్తునట్లు సమాచారం. దీంతో నిస్సహాయ స్థితిలో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు దీంతో కుంటుపడిన మున్సిపల్ కార్యాలయ ప్రజా పాలన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రాజకీయ అండదండలు ఉండడం మరియు స్థానికులు కావడం ఎవరు ఏమి చేయరనే, నిర్మాణాలకు ఇతర అనుమతులకు ముందుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రసన్నం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొన్ని కొన్ని విభాగాల్లో ఉన్నత స్థాయి ఆఫీసర్లు చెప్పిన పను లను కూడా చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా రని సమాచారం.మున్సిపల్ కార్యాలయంలో మరియు మున్సిపల్ పరిధిలో ఎలాంటి కార్యక్రమాలు జరిగిన మీడియాను అనుమతించక వారికి నచ్చిన రీతిలో ఫోటోల ను మరియు వీడియోలు తీసి పత్రికలకు వివిధ ఛానళ్లకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రతినిత్యం పంపిస్తూ పబ్లిసిటీ చేసుకుంటున్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలోనీ పలు గ్రామాల లబ్ది దారులకు బుధవారం చెక్కుల పంపిణీ చేశారు. పలు మండలాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు 4,29,500 /- లక్షల రూపాయల విలువగల చెక్కులను మిర్యాల గూడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్సీ కోమటిరెడ్డి చెక్కుల అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉన్నం సత్యనారాయణ,5వ వార్డ్ బిఆర్ఎస్ ఇన్చార్జి సంతోష్ రెడ్డి,పల్లేటి భిక్షం,మర్రి గూడెం తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్,లబ్ధిదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ వసూళ్లకు అడ్డాగా కుత్బుల్లాపూర్ గాజుల రామారం సర్కిల్

- అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం
- అనుమతులు నిల్ - అక్రమ నిర్మాణాలు ఫుల్
- కాసులు కురిపిస్తున్న అక్రమ నిర్మాణాలు
- వారికి వచ్చే జీతం కంటే.. అక్రమ సంపాదనే అధికం
- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అందినకాడికి దండుకుంటున్న వైనం
- వార్తా కథనాలు, ఫిర్యాదులకు స్పందించని తీరు
- దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా తయారైంది పట్టణ ప్రణాళిక విభాగం పనితీరు
- కళ్ళుండి కబోధుల్లా నటిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజులరామారం-26 సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇక్కడ అడుగడుగున అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తాయి. అందుకు ఇక్కడి అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులే కారణం అంటున్నారు స్థానిక ప్రజలు. అందులో భాగంగా అక్రమ భవన నిర్మాణదారులతో స్థానిక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ములాఖత్ అయి మాకెంత ఇస్తవ్ ..నువ్వు ఎంత కట్టుకుంటవ్...అంటూ బేరసారాలు ఆడుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నరనీ సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి కొంతమంది అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులకు వచ్చే జీతం కంటే అక్రమ సంపాదనే అధికం అంటున్నారు సామాజికవేత్తలు. దానికి నిలువెత్తు నిదర్శనమే ఇక్కడ అడుగడుగున జరుగుతున్న అక్రమ నిర్మాణాలు అంటున్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, వాటికి సహకరిస్తున్న అధికారులపై ప్రతిరోజు ఉన్నతాధికా రులకు ఫిర్యాదులు అందుతున్నా, పలు వార్తాపత్రికల్లో, మీడియా ఛానెల్లలో వార్తా కథనాలు వెలువడుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. సర్కిల్ పరిధిలో ఎటుచూసిన భారీ అక్రమ వాణిజ్య షెడ్లు, బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు, సెల్లార్లతో కూడిన వాణిజ్య భవన నిర్మాణాలు వెలుస్తున్నా కళ్ళుండి కబోదుల్లా నటిస్తున్నారు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు.ఒక్కో అక్రమ నిర్మాణానికి ఒక్కో రేటు మాట్లాడుకొని అందిన కాడికి దండుకుంటు న్నారు. ఇలా వీరి అక్రమ సంపాదన మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులే అవినీతి సొమ్ముకు ఆశపడి ప్రత్యక్షంగా పరోక్షంగా వాటికి సహకరించడం కంచె చేను మేసిన చందంగా తయారైంది ఈ అవినీతి అధికారుల పనితీరు.ఈ అవినీతి జలగల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని వాపోతున్నారు సామజిక వేత్తలు . సక్రమంగా పనిచేయాల్సిందిపోయి కొంతమంది అవినీతి అధికారులు తమ ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ మార్గంలో సంపాదనకు తెగబడ్డారనీ, వారికి ఈ ఉద్యోగం బంగారు బాతులా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. వీరి అవినీతి సంపాధనసొమ్ము కోట్లల్లో ఉంటుందనీ, వారిపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి వారు అక్రమంగా సంపాదించిన సొమ్మును కక్కించి,వారిని విధులనుండి తొలగించి,జైల్లో ఊచలు లెక్కపెట్టించాలని కోరుతున్నారు.

### నిరోపించాడనికి క్షేత్రస్థాయిలో మేము సిద్ధం... మీరు సిద్ధమా..?

ఇక్కడ అడుగడుగునా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా యని నిరూపించడానికి క్షేత్రస్థాయిలో మేము సిద్ధం... మీరు సిద్ధమా..అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూటిగా సవాల్ విసురుతున్నారు. స్థానిక సామాజిక వేత్తలు. మా సవాల్ ను స్వీకరించి క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలపై, వాటికి కారణమైన అవినీతి అధికారులపై చర్యలు చేపట్టే ఉన్నతధికారులు ఉన్నారా.. అంటూ ప్రశ్నిస్తున్న వైనం స్థానికంగా నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధి కారులు స్పందించి, ఇక్కడ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, జరుగుతున్న అక్రమనిర్మాణాలపై, వాటికి కారణమైన అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు, సామాజికవేత్తలు కోరుతున్నారు.

## అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జాతండాలోని మూడవ తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉప సంహరించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధ వారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ (సీఐటీయూ) నల్గొండ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో సిడిపిఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెం ట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యా బోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమి స్తామని 2024 జులై 19న హైదరాబాదు సచివాలయంలో విద్యావేత్తలు, విశ్రాంతి అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్ కు నష్ట మని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఉపాధి ప్రశ్నార్థకమవు తుందని ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని జూలై 21న యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ద్వారా తెలియజేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అంటే కేవలం విద్య మాత్రమే అని భావించడం సరికాదని అన్నారు. ఐసిడిఎస్ అంటే మాతా శిశు మరణాలను, పోషకాహార లోపాన్ని తగ్గించడం, స్కూలు మానివేసే పిల్లల సంఖ్యను తగ్గించడం లక్ష్యమని గుర్తు చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని ప్రైవేటీకరణ చేస్తూ 2020లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గర్భిణీ ,బాలింతలు ,చిన్న పిల్లలు, కౌమార బాలికలకు నష్టం కలిగించే ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత కార్యదర్శి కే.సముద్రమ్మ ఉపాధ్యక్షురాలు పాదూరి లక్ష్మి, రాజేశ్వరి,అరుణ జ్యోతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ త్రిపురారం మండల కన్వీనర్ గా నరేష్

నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం త్రిపురారం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ గా జొన్నల గడ్డ నరేష్ కో కన్వీనర్స్ గా అన్నెపాక శ్రీకాంత్ బొల్లెంపల్లి నాగరాజ్ కోశాధికారిగా బొల్లెంపల్లి వెంకట్ కమిటీ సభ్యులు గా భాషిపాక శేఖర్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు నల్గొండ జిల్లా కన్వీనర్ పొట్టేపాక శ్రీనివాస్ కో కన్వీనర్ వంగాల సతీష్ గౌడ్ మరియు నూతన మండల కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మెట్ పల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : మెట్ పల్లి పట్టణానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ. 4,605,336 విలువగల కల్యాణలక్ష్మీ మరియు షాధి ముబారక్ చెక్కులను లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ కానిస్టేబుల్ మృతి

**- మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ**



గద్వాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : జోగులాంబ గద్వాల్ జిల్లా పరిదిలోని కేటీ దొడ్డి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న మహిళ కానిస్టేబుల్ కుమారి శ్రావణి ( డబ్యు పి సి -230) బుధవారం నాగార్జున సాగర్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం పట్ల జిల్లా ఎస్పీ టి. శ్రీని వాస రావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ లో ఎంతో బాధ్యతతో రిసెప్షన్ లో విధులు నిర్వహిస్తూ ప్రజ లకు సేవలు అందిస్తున్న మహిళ కానిస్టేబుల్ అనుకోని విధం గా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం ఎంతో బాధ కలిగించిందని, జిల్లా పోలీసు వ్యవస్థకు మహిళ కానిస్టేబుల్ శ్రావణి లేని లోటు తీరనిదని, బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని జిల్లా ఎస్పీ తెలియజేశారు. బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటూ పోలీసు వ్యవస్థ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ అన్నారు.

## సమిష్టి కృషితో జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

**- క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**




జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : ఈనెల 7వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలు అయన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గడిచిన 11 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయ వంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారు లను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరిపి, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ వారికి సహకరించిన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ, అధికారులకు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జనం విజయవంతంగా, ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరిం చిన జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బోగ శ్రావణిని దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని

**- జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేసిన భాజపా మహిళా మోర్చా నాయకురాలు**

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇన్ ఛార్జ్ డాక్టర్ భోగ శ్రావణిని మంగళవారం దూషిస్తూ మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు బుధవారం భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు నలువల తిరుపతి మాట్లాడుతూ.. జగిత్యాల పట్టణంలో రెండవ రోజు గణేష్ నిమజ్జన శోభాయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మున్సిపల్ మాజీ చైర్పర్సన్, నియో జకవర్గ ఇన్చార్జ్ బోగ శ్రావణి నిమజ్జనాన్ని తిలకించేందుకు స్థానిక టవర్ సర్కిల్ వద్దకు వచ్చి గణేష్ నిమజ్జనాన్ని భక్తులతో కలిసి తిలకిస్తుండగా హిందుత్వవాద ముసుగు వేసుకున్న కొంతమంది నాయకులు అసభ్య పదజాలంతో శ్రావణిని మరియు మహిళా మోర్చా నాయకురాలను ఇక్కడ నుండి వెళ్లిపోవాలంటూ మహిళలను అగౌరపరిచే విధంగా దూషిస్తూ మాట్లాడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకో వాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యం లో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు మరియు ఎస్పీకి వినతి పత్రం అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యా ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు,సిరికొండ రాజన్న, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత,పవన్ సింగ్,గంగరాజం, భానుప్రియ మ్యాకల లక్ష్మి, గడ్డల లక్ష్మి, సోమ లక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు పార్టీ 20వ స్థాపన వార్షికోత్సవాన్ని సమరోత్సహంతో జరపండి

**– మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ జగన్ పేరిట లేఖ**

హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : భారత కమ్యూనిస్టు మావోయిస్టు పార్టీ ఏర్పడి 20 సంవత్స రాలు పూర్తి అవుతుందని ఈ రెండు దశాబ్ద కాలంలో శత్రువు తలపెట్టిన క్రూర దాడులలో అనేక కష్టాలు నష్టాలను తెలంగా ణలో మావోయిస్టు పార్టీ ఎదుర్కొంటున్నప్పటికీ పీడిత ప్రజల విముక్తి కోసం కష్టాలను ఓర్చి త్యాగాలు చేస్తూ ముందు సాగు తున్న మావోయిస్టు పార్టీ ఏర్పడి 20 సంవత్సరాలు ఆయన సందర్భంగా మనదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయం కోసం ప్రజా యుద్ధంలో వీరోచితంగా పోరాడుతున్న ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం కమాండర్లు యోధులకు పార్టీ శ్రేణులకు జైల్లో మగ్గుతూ దీక్షతో ఎర్ర పతాక జెండాను ఎత్తి పడుతున్న సహచర్లకు అదేవిధంగా ఆయా రంగాల్లో పోరాడు తున్న లక్షలాది విప్లవ ప్రజానీకానికి నూతన ప్రజా సమాజాన్ని కోరుకుంటున్న ప్రజా స్వామిక వాదులకు ప్రగతిశీల శక్తులకు మనస్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫున శు భాకాంక్ష లు తెలియజేస్తున్నామని ఆయన లేఖలో పేర్కొన్నారు. 21 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 20 వరకు తెలంగాణలో సమరోత్స హంతో గ్రామాల్లో పట్టణాల్లో వీధి వీధిన జరుపుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ జన్మదిన వేడుకలను ప్రజా మీటింగ్ లను పాటలు నృత్యాలు నాటికలతో సంబరాలు జరుపుకోవా లని ఆయన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో తలపెట్టిన అనా గరిక క్రూరమైన ఆపరేషన్ కగారుతో వీరోచితంగా తలబడి ఓడిద్దామని ఆయన లేఖలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈ రెండు దశాబ్దాల కాలంలో వేలాది మంది కామ్రేడ్స్ అమరుల య్యారని ఇందులో కేంద్ర కమిటీ నుండి గ్రామస్థాయి పార్టీ సభ్యులు సాధన ప్రజల వరకు ఉన్నారన్నారు తెలంగాణలో 20 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ మూడు పర్యాయా లు టిఆర్ఎస్ రెండు సార్లు అధికారం చేపట్టారని కాంగ్రెస్ ప్రభుత్వాల పరిపాలనలో అనేక మంది విప్లకారులను హత్య చేశారని 2023 డిసెంబర్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనతి కాలంలోనే


భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
పత్రికా ప్రకటన
జగన్
అధికార ప్రతినిధి

ప్రియతమ నాయకులను పొట్టన పెట్టుకున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. సామ్రాజ్యవాద దళారి నిరంకుశ బూర్జువా ఈ సమాజ అభివృద్ధికి బలమైన అవరోధంగా మారాయని నేడు దోపిడి పాలకవర్గాలు తీవ్రమైన సంక్షోబం లో చిక్కుకుపోయాయని ఈ పరిస్థితి మరింత వేగంగా మారుతుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. సంక్షోభాన్ని పరిష్కరించుకోవడానికి క్రూరంగా వ్యవరిస్తున్నారని అందుకే లాభాల కోసం ఆదివాసి ప్రాంతాల్లో ప్రకృతి వనరులను కొల్లగొట్టడానికి ప్రజలపై యుద్ధాన్ని ప్రకటించారని ఆయన లేఖలో పేర్కొన్నారు. సామ్రాజ్యవాదులపై ఆధారపడి బతుకు తున్న దోపిడి పాలకుల స్థితి కూడా సంక్షోభంలో ఉందని ప్రపంచ కార్మిక వర్గం నాయకత్వంలో భారత దేశంలో కొన సాగుతున్న నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని విజయవంతం చేసి అర్ధ వలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను కూల్చివేయడం మావోయిస్టు పార్టీ తక్షణ లక్ష్యమని ఆయన లేఖలో పేర్కొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శ

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామానికి చెందిన మాల మహానాడు ఆఫ్ ఇండియా జగిత్యాల జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ కూతురు తీవ్ర జ్వరంతో బాధపడుతూ జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉ ండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న అనంతరం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా విష జ్వరాలతో పాటు, డెంగ్యూ, చికున్ గున్య, మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందడం మనం గమనిస్తూనే ఉన్నాం, ఇలాంటి సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమతంగా ఉండాలని మన ఇంటి చుట్టూ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్లనే ఇలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటామని తెలిపారు.వీరి వెంట జగిత్యా ల పట్టణ, మండల నాయకులు , తదితరులు ఉన్నారు.



# పలు ఆస్పత్రులను తనిఖీ చేసిన వైద్యాధికారి



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : జిల్లా వైద్యాధికారి డాక్టర్ సమీయోద్దీన్ ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను బుధవా రం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ అజిత్ రెడ్డి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల రోగులకు సరైన చికిత్స అందించాలని, రోగుల వివరాలను ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖకు అందించాలని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పలు రికార్డులను పరిశీలించి, రోగుల నుండి తీసుకుంటున్న ఫీజుల వివరాలు తెలుసుకున్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులకు సంబంధించిన రోగుల వివరాలను ఎప్పటికప్పుడు వైద్య శాఖకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్, అచ్యుత్రావు, హెల్త్ సూపర్వైజర్లు తదిత రులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆస్పత్రిలో ఫార్మసీ విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కడియం కావ్య

**– నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫార్మసీ సిబ్బందిపై ఎంపీ ఆగ్రహం**
**– విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు**
**– నిరుపేదల ప్రజల ఆరోగ్యానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**



వరంగల్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఫార్మసీ విభాగాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎండిఎం ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ ఓ రోగి బంధువు తనకు మందులు ఇవ్వడం లేదన్న విషయాన్ని మంత్రులు, ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే స్పందించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రోగిని తీసు కుని నేరుగా ఎంజీఎం ఆస్పత్రిలోని ఫార్మసీ కేంద్రానికి చెరు కుని పేషెంట్లకు ఇస్తున్న మందులను పరిశీలించారు.మందుల స్టాక్ వివరాలను రిజిస్టర్ ను పరిశీలించారు. ఎన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయో ఎంపీ స్వయంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల వివరాలను సేకరించారు. స్వతహాగా డాక్టర్ అవ్వడం వలన క్షుణంగా మెడిసిన్స్ గురించి, సీడిఎస్ నుండి రావలసిన మందుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దాదాపు మూడు నెలలుగా మెడిసిన్స్ అందుబాటులో లేకపోయినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫార్మసీ సిబ్బందిపై ఎంపి డాక్టర్ కడియం కావ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలకు పెద్దదిక్కుగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రిలో కనీసం పెయిన్ కిల్లర్స్ కూడా అందుబాటులో లేకపోవడం ఏంటని ప్రశ్నించా రు. మందులు అందుబాటులో లేవు అంటూ బయటకు రాయడం సరికాదని, మరోసారి ఇలాంటి తప్పులు పున రావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం విషయాన్ని ఎంపీ డా. కడియం కావ్య మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీ డా.కడియం కావ్య అందించిన వివరాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైద్య అధికారులను మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు అందాల్సిన విద్యా, వైద్యంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించా రు.

# రుణమాఫీ అంకెల గారడీ

- రైతు భరోసానే రుణమాఫీగా చూపించిన ముఖ్యమంత్రి
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : రుణమాఫీ అంకెల గారడని రైతు భరోసానే రుణమాఫీగా సీఎం రేవంత్ రెడ్డి చూపించడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో రుణమాఫీ కాని రైతులకు మద్దతుగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నుండి రుణమాఫీ కానీ రైతులతో కలిసి జిల్లా కలెక్టరేట్ కు వినతి పత్రంతో పాటు రుణమాఫీ కానీ రైతుల వివరాలకు సంబంధించిన పత్రాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలను ఇచ్చి చేతులు ఎత్తేసిన పరిస్థితి కనిపిస్తుందని రూ.2 లక్షల రుణమాఫీ గెలిచిన వెంట నే డిసెంబరు 9న రైతులందరికి ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి, కేవలం 40 శాతం రైతులకు రుణమాఫీ చేసి, రాష్ట్రంలో మొత్తం మంది రైతులకు రుణమాఫీ చేశామని ఖమ్మం మీటింగ్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతులు దులుపుకున్నాడని కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఏమో మొత్తం రైతులకు రుణమాఫీ చేసినం అంటున్నాడని ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, వ్యవసాయ శాఖ అధికారులు ఇగో ఇస్తం అదిగో ఇస్తం అని మాటలు చెబుతున్నారని చెప్పిన మాటలు నిలబెట్టుకుంటారా నిలబెట్టుకోరా అని ప్రశ్నించారు. 420 హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా, ఆరు గ్యారెంటీల్లో ఒక్క ఫ్రీ బస్సు తప్పా మిగత గ్యారెంటీ ఒక్క దానిని అమలు చేయకుండా, గత ప్రభుత్వాన్ని కెసిఆర్, కెటిఆర్ లను తిట్టడం తప్పు మీకు ఇంకో పని లేదని, జగిత్యాల జిల్లా కేంద్రంగా ప్రశ్నిస్తున్నామని, వేలాది మంది రైతులు ఆవేదనతో ఉన్నారని వందలాది మంది రైతులు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందించారని, బిఆర్ఎస్ సర్కారు 2018లో లక్ష వరకు రుణమాఫీకి 36.68 లక్షలరుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామని, కాంగ్రెస్ పార్టీ రుణమాఫీకి ఇచ్చిన పైసలు ఎక్కడివో రైతులకు తెలియదా అని కెసిఆర్ ఇచ్చిన రైతు బంధు పైసలే రుణమాఫీకి 17 వేల కోట్ల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకొని 2 లక్షల రుణమాఫీ చేశామని బడాయి కొడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లకాలం శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, పలువురు ప్రజాప్రతినిధులు రుణమాఫీ కానీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కువైట్ లో జగిత్యాల వాసి మృతి





జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : పట్టణంలోని కటికెవాడకు చెందిన కొత్త కొండ సాయి కృష్ణ గౌడ్ (37) జీవన్ ఉ పాధి కోసం కువైట్ వెళ్ళాడు, 2 రోజుల క్రితం డ్యూటీ చేసుకొని రూమ్ లోకి వచ్చి నిద్రిస్తుండగా గుండెపోటు రావడంతో సాయికృష్ణ మరణించాడు. మృతదే హాన్ని బుధవారం ఇండియాకు తీసుకొచ్చారు. మృతినికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు, భార్య పిల్లల రోదన చూసి స్థానికులు కన్నీటి పర్యంతులయ్యారు, మధ్యతరగతి కుటుంబానికి చెందిన కొత్తకొండ సాయికృష్ణ గౌడ్ గత 10 సంవత్సరాలుగా కుటుంబ పోషణ నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి పని చేసుకునేవాడు. ఈ మధ్య ఇండియాకు వచ్చి తీర్థయాత్రలకు వెళ్లి మొక్కులు చెల్లించుకుని గత నెల రోజులకు క్రితమే తిరిగి మళ్లీ గల్ఫ్ కు వెళ్లాడు. అకస్మాత్తుగా సాయి కృష్ణ మృతి చెందాడని తన స్నేహితుల ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గత నెల రోజుల క్రితం ఇండియాలో కుటుంబ సభ్యులతో స్నేహితు లతో కలిసి సంతోషంగా ఉన్న సాయి కృష్ణ మరణ వార్త విని కుటుంబ సభ్యులు తట్టుకోలేక పోయారు. సాయి కృష్ణ గుండె పోటుతో మరణించాడని, తాను తిరుగు వెళ్లే సమయంలో ఈసారి వెళ్లేది చివరి సారి అని చెప్పి తిరిగి వచ్చాక తను సంపాదించిన డబ్బులతో మంచి వ్యాపారం పెట్టుకొని భార్య పిల్లలను సంతోషంగా చూసుకోవాలనే ఆశ నిరాశే అయిందని, రెండు రోజుల తర్వాత బుధవారం వచ్చిన అతని మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు గుండెలు పగిలేలా రోధించారు. స్థానికులు సైతం కంటతడి పెట్టారు. మృదు స్వభావి అయిన సాయి కృష్ణ అందరితో కలిసి మెలిసి ఆప్యాయంగా పలకరించే వ్యక్తని రోదించారు.ప్రభుత్వం సాయికృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గణేష్ నిమర్జనానికి సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 18 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ పరిధిలో జరిగిన గణేష్ నిమర్జన వేడుకలు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరగడానికి సహకరించిన మెట్ పల్లి డివిజన్ ప్రజలకు సిఐ నిరంజన్ రెడ్డి బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పి ఉమామహేశ్వర్ పర్యవేక్షణలో గణేష్ నిమర్జన వేడుకలకు బందోబస్తుగా వచ్చిన పోలీస్ శాఖ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ శోభయత్రని విజయవంతం చేశారని, ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సహకరించిన ప్రజలకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



